# దేవాలయాల పరిరక్షణ,
# నిజాయితీగా నిర్వహణ, కర్తవ్యాలు, విధివిధానాలు

భారతదేశంలోను, విదేశాల్లోను కూడా క్రొత్త క్రొత్త దేవాలయాలు, ప్రతి సంవత్సరం పెద్దసంఖ్యలో ఆవిర్భవిస్తున్నాయి. ఏ కొద్దిదేవాలయాలనో మినహాయించి, చాలా చోట్ల అవి వ్యాపారంలో అంతర్భాగంగా మారిపోతున్నాయి. ఆ దేవాలయాల కమిటీ సభ్యుల్లోను, అధికార్లలోను చాలామందికి హిందూధర్మం గురించిగాని, దేవాలయాల గురించి గాని సరైన అవగాహనలేదు. ఆ కారణంగా, దేవాలయాల్లోని పవిత్రత, పరిశుభ్రత విషయంలోను, ఆర్జిత సేవల విషయంలోను, ప్రసాదాల నాణ్యతలోను, నిర్వహణలోను, ఆస్తుల పరిరక్షణలోను, ఇంకా చాలా విషయాల్లో చెయ్యవలసింది చాలా ఉంటోంది. జరగవలసిన విధంగా, జరగవలసినన్ని కార్యక్రమాలు జరుగకపోవడం వలన, ఆ దేవాలయాలను చూస్తే చాలా బాధ వేస్తోంది.

మన ప్రాచీనకాలపు చక్రవర్తులు, మహారాజులు, జమీందార్లు, ఇంకా ఎందరో వదాన్యులు, కొన్నివేల సంవత్సరాలక్రితం ప్రపంచం విస్తుపోయే శిల్పకళా సౌందర్యంతో, పెద్దపెద్ద దేవాలయాలను నిర్మించారు, పోషించారు, వృద్ధి చేశారు. సంప్రదాయాలను ఏర్పాటు చేశారు. అనేక క్షేత్రాల్లో, కొండల్లో, కోనల్లో, సముద్రానికి ఇవతల ఈ దేశంలో, సముద్రాలకు అవతల విదేశాల్లో, ఏర్పడిన ఈ దేవాలయాల్లో, ఎందరో తరించారు. ఈనాటికీ వాటిని ఆశ్రయించి, తరిస్తున్నారు. తర్వాత తరాలవారికి వారసత్వ సంపదగా, లక్షలకోట్ల రూపాయలు విలువచేసే, భూమాన్యాలు, ధన కనకరత్నరాశులు, అందించారు. ఈ దేవాలయాలు అతి భయంకరమైన విదేశీయ దండయాత్రలకు, దోపిడీలకు గురైనా, చెక్కుచెదరని రాతికట్టడాలు కాల గమనంలో చెక్కుచెదరకుండా నిలబడి, ఈనాటికి కూడా హిందూజాతి గౌరవానికి ప్రతీకలుగా నిలబడ్డాయి.

అటువంటి చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంపదకు కేంద్రాలైన మన దేవాలయాలను నేడు రాజకీయ శరణార్థి శిబిరాలుగా మార్చారు. స్వార్థపరుల చేతుల్లోకి జేర్చారు. ప్రభుత్వాలు తమ పబ్బం గడుపుకోవడానికి, దేవాలయ భూముల్ని అతి చవకగా కావలసినవారికి విక్రయిన్నారు, పంచిపెడుతున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న, అవినీతిపూరిత, అసమర్థ దేవాదాయశాఖల పనితీరును గురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. చట్టాలన్నీ కాగితాలమీదే ఉన్నాయి. వాటిని అమలుచేద్దామనే ఉద్దేశం ఏకోశానా ఎవరికీ కనబడటంలేదు. ఇప్పుడు ఇంకొక క్రొత్తరకం దండయాత్ర ప్రారంభమయ్యింది. మన హిందువులను, మన హిందూ వ్యవస్థలపైనా, దేవాలయాలపైనా విశ్వాసంలేకుండా చేయడానికి చాలా కోణాల్లో కుతంత్రాలు జరుగుతున్నాయి.

ఈ కారణాలన్నింటి ఫలితంగా, అనేక వేల దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలకు కూడా కరువు ఏర్పడింది. అర్చకుల సంగతి సరేసరి! ఈ పరిస్థితికి మూలకారణాలు – హిందువులలో దేవాలయాల గురించి సరైన, సంపూర్ణమైన అవగాహన లేకపోవడం, అర్థంలేని అలసత్వం, హద్దుల్లేని ఉదాసీనత్వం మొదలైనవి. నిజాయితీలేని దేవాలయాల అధికారులను నిలదీసి అడగాలనే భావనలేదు. ఇవన్నీ తలచుకుంటూంటే, ఎంత బాధవేస్తోందో చెప్పలేము.

దేవాలయాలు తిరిగి పునర్వైభవస్థితికి రావాలంటే, ఇవన్నీ గమనించేక, నిద్రాణస్థితిలో ఉన్న హిందూ జాతిని మేల్కొల్పడం ఒక్కటే మార్గమని, అదే అత్యంత ప్రధానమైన అంశం అని భావించి, మావంతు సేవగా, ఈ దేవాలయాల నిర్మాణం, ఆర్జిత సేవల నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ, పవిత్రత, మొదలైన అనేక అంశాలపై ఒక సమగ్ర, సంక్షిప్త గ్రంథాన్ని ఇంగ్లీషులో వ్రాయడం జరిగింది **(A Hand Book For Effective Administration & Governance of Temples)**.

ఈ పుస్తకం అనేక రంగాలవారికి ఉపయోగపడుతోంది.

1. **భక్తులకు** – దేవాలయాలకు సంబంధించిన ప్రాథమిక విషయాల గురించి, సేవల గురించి, భక్తుల కర్తవ్యాల గురించి, అవగాహన పెంచుతోంది.

2. **దేవాలయ అధికారులకు, కమిటీ మెంబర్లకు** – దేవాలయాలను నిర్వహించడంలో గమనించవలసిన అంశాలు, భక్తులకు, వివిధ కాలాల్లో అందించవలసిన సౌకర్యాలు, ఆస్తుల పరిరక్షణకు తప్పక తీసుకోవలసిన జాగ్రత్తలు, హిందూ ధర్మంలో చెప్పబడిన విలువలను పెంపొందించడానికి, వారి విధి నిర్వహణకు, ఈ గ్రంథంలోని విషయాలు ఉపయోగిస్తున్నాయి.

3. **దాతలకు** – దేవాలయాల పరిరక్షణకు పురోభివృద్ధికి, యుగయుగాలుగా త్యాగాలు చేసిన మహాదాతల సరసన నిలబడేవిధంగా, భూరి విరాళాలు ఇవ్వడానికి ఈ పుస్తకంలోని వివరాలు స్ఫూర్తిని కలిగిస్తున్నాయి.

4. **సమాజ సేవకులకు** – దేవాలయాలయెడల మన కర్తవ్య బోధ, ధనాత్మకమైన మార్పుల ఆవశ్యకత, మొదలైన వచనాలు సమాజ సేవకులకు ప్రేరణ కలిగిస్తున్నాయి.

ఇంకా ఎందరికో, ఎందరెందరికో ఎన్నెన్నో, ప్రయోజనాలు!!

ఈ పుస్తకాన్ని కొనండి! తప్పక చదవండి!!

**"హిందూ దేవాలయాలను హిందువులే పరిరక్షించుకోవాలి" – ఈ ఉద్యమానికి చేయూతనివ్వండి !!!**